

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

రాజమహేంద్రవరం | గురువారం 29 జనవరి 2026 | I


సంక్రాంతి సంబరాల దోపిడీపై

# వైసిపి నిజనిర్ధారణ కమిటీ



**అమలాపురం, జనవరి28, ప్రభాతవార్త** ఎస్ యానం లో సంక్రాంతి సంబరాల ముసుగులో జరిగిన అవకతవకలపై సీనియర్ వైయస్సార్సీపి నాయకులతో వైసీపీ అధిష్టానం నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసింది. ఇటీవల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం ఎస్సీ యానం నందు అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు సంక్రాంతి సంబరాల ముసుగులో చేసిన అవినీతిపైన,కూటమినేతలు చేసిన వ్యక్తిగత విమర్శలపైన వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఎంఎల్సీ బొమ్మి ఇజ్రాయిల్ పిర్యాదు చేసారు.తాడేపల్లిలోని జగన్ స్వగృహం నందు స్వయంగా కలిసి ఎంఎల్సీ పూర్తిగా వివరించటం జరిగింది. దీనిపై జగన్ మోహన్ రెడ్డి స్పందిస్తూ ఎస్ యానం లో సంక్రాంతి సంబరాల ముసుగులో జరిగిన అవకతవకలపై సీనియర్ వైయస్సార్సిపి నాయకులతో కలిపి నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసి ఈ విషయాన్ని నిగ్గు తేల్చాలని సజ్జల రామకృష్ణారెడ్డి కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల నిబద్ధతతో, అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్తకు వైఎస్ఆర్సిపి పార్టీ అండగా ఉంటుందని వైయస్ జగన్మోహన్ రెడ్డి తెలియజేశారు. అదేవిధంగా పార్టీ కోసం, ప్రజా సమస్యలపై నిబద్ధతతో అంకితభావంతో పోరాడుతున్న ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ ని అభినందించటం జరిగింది. ప్రజల కోసం,పార్టీ కోసం చేసే ప్రతి పనికి వైయస్సార్ సిపి పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఇజ్రాయిల్ కి భరోసా ఇవ్వడం జరిగింది.

# పోలీసులు పల్లెనిద్ర



**యు.కొత్తపల్లి, జనవరి 28** (ప్రభాతవార్త): మండలంలోని శ్రీరాంపురంలో ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా రోడ్డు ప్రమాదాలు, మహిళలు, పిల్లల భద్రత, వివాదాలు, వేధింపులు, దొంగతనాలు, మాదకద్రవ్యాల వినియోగం వంటి అంశాలపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లైంగిక వేధింపులు, ఈవ్-టీజింగ్, గృహ హింస, సైబర్ నేరాల నివారణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళా హెల్ప్ డెస్క్112 వివరాలు తెలియజేశారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలు, చట్టపరమైన శిక్షలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నివారణపై ప్రజలకు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకన్నస్వామికి అన్నవరం దేవస్థానం తరపున పట్టువస్త్రాలు సమర్పణ



**శంకవరం, జనవరి - 28. ప్రభాతవార్త** మండలంలోని ఏవి నగరం గ్రామములో వేంచేసిఉన్న శ్రీదేవి, భూదేవి సమేత కళ్యాణ వేంకటేశ్వర స్వామి 9 వ ఆవిర్భావా దినోత్సవాల సందర్భముగా శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తరపున బుధవారం చైర్మెన్ ఐవి రోహిత్, మరియు కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాథరావు స్వామివారికి అమ్మవార్లకు పట్టువస్త్రాలు, పువ్వులు,ఫలములు , ప్రసాదములు సమర్పించారు.ఆలయం వద్ద వీరికి మాజీ మంత్రి, ఆలయ వ్యవస్థాపకులు యనమల రామకృష్ణుడు, తుని ఎమ్మెల్యే యనమల ధివ్య ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి ఆలయంలోకి తోడ్కొని వెళ్ళారు. ఈసందర్భంగా అన్నవరం దేవస్థానం ఈఓ, చైర్మన్ లు శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో అన్నవరం ఆరయ ప్రధానార్చకులు కోట సుబ్రహ్మణ్యం, అధికారులు గంటా విష్ణు, అత్తి సత్తిబాబు తదితరులు ఉన్నారు.

# వాడపల్లి దేవస్థానంలో బహిరంగ, సీల్డ్ టెండర్ల నిర్వహణ...

## స్వామివారి ఒక్కరోజు ఆదాయం, రూ, 3.98/-లక్షలు.



**ఆత్రేయపురం, జనవరి, 28,(ప్రభాత వార్త )** ప్రముఖ పుణ్యక్షేత్రం కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం. బుధవారం వేలాది మంది భక్తుల గోవింద నామస్మరణతో ఆలయ పరిసరాలు మర్మోగాయి. ఏడువారాల నోము పూర్తి అయిన భక్తులు స్వామివారి నిత్య కళ్యాణం, అష్టోత్తరపూజలలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం శ్రీ స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. తణుకు చెందిన మాజెటి సత్య రామకుమార్ సత్య సూర్య నాగ సీత మాణిక్య పద్మ, అనసూయ దేవి, దంపతులు వారి కుటుంబ సభ్యులు నిత్యాన్నదాన పథకానికి రూ. 25,116/- విరాళంగా అందించారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, సూపరింటెండెంట్ పులపర్తి రాంబాబు, శ్రీ స్వామివారి చిత్రపటం ప్రసాదాలను అందజేశారు. అలాగే బహిరంగ సీల్డ్ టెండర్లను నిర్వహించారు. ఈ టెండర్ల ద్వారా దేవస్థాన ప్రాంగణంలో షామియానాలు ఏర్పాటు చేసే హక్కునకు, శ్రీనివాస ప్రాంగణంలో రెండు తాత్కాలిక షాపులకు (అప్పగించిన రోజునుండి 3 సంవత్సరాల కాలపరిమితికి) అలాగే లడ్డు బాక్స్?లు (9ఇ9ఇ9 ఎఎం) సరఫరా చేసే హక్కునకు టెండర్లు నిర్వహించారు. ఈ టెండర్లు ఫిబ్రవరి నెల 01 నుండి .31-01-2027 వరకు ఒక సంవత్సర కాలపరిమితికి సంబంధించి నిర్వహించినట్లు ఆలయ డిప్యూటీ కమీషనర్, ఈఓ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, తమ్మన సాయి ప్రసాద్, శిష్టా సూర్య కుటుంబరావు, గ్రామస్తులు ఏపుగంటి సుబ్బారావు, పైడికొండల వేంకటేశ్వరరావు, ఆలయ సిబ్బంది, పాటదారులు పాల్గొన్నారు.స్వామివారికి వివిధ సేవల ద్వారా రూ, 3,98,141/-లక్షలు ఆదాయం సమాకూరినట్లు దేవస్థానం అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలియజేసారు.

# ఆక్వా చెరువులకు అనుమతులు తప్పనిసరి..కలెక్టర్



**అమలాపురం కలెక్టరేట్, జనవరి 28,ప్రభాతవార్త:** ఆక్వా చెరువులకు అనుమతులు తప్పనిసరని అనుమతులు పొందని పక్షంలో ప్రభుత్వ రాయితీలు పొందలేరని జిల్లా. కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆక్వా రైతాంగానికి సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు ఆక్వా రిజిస్ట్రేషన్ పూర్తిస్థాయిలో జరగక పోవడానికి గల కారణాలపై మత్స్య శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్షించారు. ఈ సందర్భంగా మత్స్య శాఖ అధి కారులు వివరణ ఇస్తూ డి పట్టా భూముల పట్టా ఇచ్చినది ఒకరికి అయితే ప్రస్తుతం అనుభవిస్తున్నది వేరొకరుగా ఉండడంతో సమస్యలకు దారితీస్తోందన్నారు. దేవస్థాన భూములు దేవస్థానం వారి అను మతి లేకుండా చెరువులకు అనుమతి ఇవ్వడం కుదర దన్నారు. సొసైటీ భూములు పట్టా భూములు మాదిరి గానే సొసైటీ భూములు కూడా రిజిస్ట్రేషన్ చేయుటకు నిర్దిష్టమైన సొసైటీ నుండి లీజ్ డాక్యుమెంట్లు ఉండాలన్నారు. కొన్ని భూముల వివరాలు ఆన్లైన్లో లేకపోవడం వలన నమోదు కావడం లేదన్నారు. పల్లిపాలెం అంతర్వేది దేవస్థానం అంతర్వేది కర గొంది కేశవదాసు పాలెం లలో చాలా భూములు చెరువులుగా కనిపించి నప్పటికీ పల్లపు భూములు కావడం వల్ల నిత్యం నీటితో ఉండి ఆక్వాసాగు జరగడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సం యుక్త కలెక్టర్ నిశాంతి, మత్స్యశాఖ అధికారి వర్ధన్ తాసిల్దారులు రవి కిరణ్ సునీల్ కుమార్, భాస్కర్ మత్స్య అభివృద్ధి అధి కారులు హేమంత్ శరత్, అశ్విని తదితరులు పాల్గొ న్నారు

# మెడికవర్ హాస్పిటల్లో ఎపిలెప్సీ క్లినిక్ ఏర్పాటు




**కాకినాడ రూరల్, జనవరి 28 (ప్రభాతవార్త):** ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న స్థానిక మెడికవర్ హాస్పిటల్స్, కాకినాడలో ఎపిలెప్సీ (మూర్ఛ వ్యాధి) క్లినిక్ ను డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) ముఖ్య అతిథిగా హాజరై క్లినిక్?ను ప్రారంభించారు. ఈ ఎపిలెప్సీ క్లినిక్ ద్వారా మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న రోగులకు ఆధునిక వైద్య పరీక్షలు, సమగ్ర నిర్ధారణ, నిపుణుల సలహాలు మరియు అత్యాధునిక చికిత్సలు అందించ నున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. ముఖ్యంగా దీర్ఘకాలంగా మూర్ఛ సమస్యతో బాధపడుతున్న రోగులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ క్లినిక్?లో ప్రముఖ న్యూరో ఫిజిషియన్ డా. కృష్ణ హస్కర్ రోగులకు సేవలందించనున్నారు. మూర్ఛ వ్యాధి కారణాలు, లక్షణాలు, నివారణ మార్గాలు మరియు చికిత్స విధానాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ క్లినిక్ ప్రధాన ఉద్దేశ్యమని డా. కృష్ణ హస్కర్ తెలిపారు. ఈ సందర్భముగా మెడికవర్ హాస్పిటల్స్, కాకినాడ కు చెందిన ప్రముఖ శిశు వైద్య నిపుణులు డా. వుప్పల సుబ్బారావు , న్యూరో ఫిజీషియన్ లింగోలు చందు మాట్లాడుతూ పిల్లల్లో ఎపిలెప్సీ (మూర్ఛ వ్యాధి)పై భయపడాల్సిన అవసరం లేదని, సమయానికి సరైన వైద్యం అందిస్తే పిల్లలు సాధారణ జీవితాన్ని గడపగలరని తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలు మరియు పెద్దలలో ఎపిలెప్సీకి సమగ్ర చికిత్స అందించేందుకు మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడలో ప్రత్యేక ఎపిలెప్సీ క్లినిక్?ను ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ మెడికల్ సూపరింటెండెంట్ డా జాసన్ ఇసాక్ , రీజినల్ మార్కెటింగ్ హెడ్ బి రాజ్ శేఖర్ , మెడికవర్ హాస్పిటల్స్ , కాకినాడ మార్కెటింగ్ హెడ్ జి సాయి శ్రీనివాస్ హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# ప్రతీ ఒక్కరూ రక్త దానం చేసి.. ప్రాణ దాతలు కావాలి..

**-ఆదిత్య యూనివర్సిటీ లో మెగా రక్తదాన శిబిరం**

**-ఆదిత్య యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి**

**గండేపల్లి జనవరి 28(ప్రభాతవార్త):** ప్రతీ ఒక్కరూ రక్త దానం చేసి ప్రాణ దాతలు కావాలని ఆదిత్య యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి విద్యార్థులకు సూచించారు. గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ లో గల వివిధ విభాగాల్లో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరాలను ఆదిత్య యూనివర్సిటీ చాన్సలర్ డా నల్లమిల్లి శేషారెడ్డి,లక్ష్మీరాజ్యం దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.శేషారెడ్డి మాట్లాడుతూ లక్ష్మీరాజ్యం పుట్టిన రోజు ఆదిత్య ఫౌండర్స్ డే సందర్భంగా ప్రతీ సంవత్సరం ఆదిత్య సిబ్బంది, విద్యార్థుల సౌజన్యంతో ఈ మెగా రక్త దాన శిభిరం ఏర్పాటు చేసి వేల యూనిట్ల రక్తం ఇవ్వడం అభినందనీయం అని అన్నారు. ప్రో చాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి మాట్లాడుతూ గత 21 సంవత్సరాలుగా 2005సంవత్సరం నుండి ఆదిత్య సూరంపాలెం క్యాంపస్ నందు ప్రతీ సంవత్సరం జనవరి,ఆగష్టు నెలలలో ఈ మెగా రక్తదాన శిబిరాలు ఏర్పాటుచేసి జిల్లాలో గల ప్రభుత్వ ప్రముఖ స్వంచంద సంస్థలు బ్లడ్ బ్యాంక్ లు కాకినాడ, రాజమండ్రి,రంపచోడవరం నుండి వస్తారని, ప్రతీ సందర్భంలో ఒక్కొక్క పర్యాయం అందివ్వడం జరుగుతుందని, అత్యధిక యూనిట్ల రక్తదానం అందించిన సందర్భంగా రాష్ట్రస్థాయి అవార్డు సైతం ఆదిత్య కైవసం చేసుకున్నదని సతీష్ రెడ్డి తెలిపారు. డిప్యూటీ ప్రో చాన్సలర్ డా ఎం శ్రీ నివాస రెడ్డి మాట్లాడుతూ ఈ మెగా




రక్త దానశిబిరం లో రాజమండ్రి నుంచి సత్య సూర్య బ్లడ్ బ్యాంక్ వై ఎస్ ఆర్ జక్కంపూడి బ్లడ్, ధన్వంతరి బ్లడ్ బ్యాంక్ కాకినాడ నుండి జీజీహెచ్, రోటరీ , సిద్ధార్థ, శ్రీ యువసేన, ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ లు రంపచోడవరం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి వారు రక్తాన్ని సేకరించినట్లు తెలిపారు. విద్యార్థులు సిబ్బంది సహకారంతో 1689 యూనిట్ల రక్తం ఇవ్వడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చాన్సలర్ డా ఎం బి శ్రీనివాస్, ప్రో వైస్ చాన్సలర్ డా. ఎ.రమేష్,ఎస్. రమాశ్రీ, డా రవి తంగజన్, ప్రిన్సిపాల్ డా.కె.రవిశంకర్, ఎస్ టి వి ఎస్ కుమార్, కార్యక్రమం కో ఆర్డినేటర్ డా.డి.కిషోర్ వివిధ డీన్ లు విభాగాధిపతులు ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు


అంగరంగ వైభవంగా శ్రీ భీమేశ్వర స్వామివారి

# దివ్యకల్యాణ మహోత్సవం

## కళ్యాణం కమనీయం...కడు రమణీయం...







**రామచంద్రపురం,జనవరి 28,(ప్రభాతవార్త)::** ద్రాక్షారామ భీమేశ్వర స్వామివారి దివ్యకల్యాణ మహోత్సవం బుధవారం రాత్రి ఘనంగా జరిగింది. మాఘ శుద్ధ ఏకాదశి రోహిణి నక్షత్ర యుక్త సింహ లగ్నమందు పుష్పాలంకృతమైన కల్యాణ వేదికపై మంగళ వాయిద్యాలు,వేదమంత్రాలతో జరిగిన భీమేశ్వర స్వామి,మాణిక్యాంబ అమ్మవారి పరిణయాన్ని భక్తులు తన్మయత్వంతో తిలకించారు. మూలవిరాట్టు శ్రీ భీమేశ్వర స్వామి, మాణిక్యాంబ అమ్మవార్లకు, క్షేత్ర పాలకులకు శ్రీలక్ష్మీ సమేత నారాయణస్వామి,శ్రీచండికా సమేత సూరేశ్వరస్వామికి ఏకకాలంలో జరిగిన కల్యాణ మహోత్సవాన్ని భక్తులు తిలకించారు.అంతకు ముందు నంది వాహనంపై నగరోత్సవం జరిగింది.అనంతరం కల్యాణ మూర్తులను అర్చకస్వాములు వేదమంత్ర పఠనం,మంగళ వాయిద్యాల నడుమ కల్యాణ వేదికపైకి తీసుకుని వచ్చారు.ఉదయం భీమేశ్వర స్వామి,మాణిక్యాంబ అమ్మవార్లను వధూవరులను చేశారు.శాస్త్రోక్తంగా ముత్తయిదువులు పసుపు దంచారు.అనంతరం కల్యాణమూర్తులకు అర్చకస్వాములు మంగళస్నానం చేయించారు. వధూవరులుగా అలంకరించారు.స్వామి కల్యాణ మహోత్సవంలో భాగంగా మధ్యాహ్నం 3.30 ని,లకు ముందుగా అంకురార్పణ, ధ్వజారోహణం జరిపారు. స్వామివారి కల్యాణ మహోత్సవం పురస్కరించుకుని పుష్పాలంకరణతో ఆలయం శోభాయమానంగా మారింది.ఆలయం,కల్యాణవేదిక పుష్పాలంకరణ ప్రత్యేకతగా నిలిచింది.ఆలయ బ్రహ్మ దేవులపల్లి ఫణి రామకృష్ణ,వైదిక బృందం కల్యాణవేదికపై కల్యాణమూర్తులను అధిష్ఠింపజేసి కల్యాణం తంతు ప్రారంభించారు.సంకల్పం,గణపతిపూజ, పుణ్యాహవచనం అనంతరం కంకణధారణ జరిపించారు.తదుపరి స్వామివార్లకు సువర్ణ యజ్ఞోపవీత ధారణ జరిగింది.రాత్రి 10.17 ని,లకు కల్యాణమూర్తులు స్వామివార్లు,అమ్మవార్ల శిరస్సున అర్చకస్వాములు జీలకర్ర బెల్లం ఉంచి కల్యాణం జరిపించారు.అనంతరం మాంగల్యధారణ జరిగింది. ఆహ్లాదంగా ముత్యాల తలంబ్రాలు కార్యక్రమం జరిగింది.పున:పూజ,నీరాజన మంత్రపుష్పాలు సమర్పించడంతో కల్యాణ మహోత్సవం తంతు ముగిసింది.భక్తులకు ముత్యాల తలంబ్రాలు స్వామి తీర్థప్రసాదాలు అందజేశారు.గరిమెళ్ళ నిఖిత శ్రీవల్లి బృందం వారిచే శాస్త్రీయ సంగీత కార్యక్రమం భక్తులను అలరించింది.దాతలు యాళ్ళ బుజ్జి 190 కేజీలలడ్డు,ఆళ్ళ శివయ్య 10 కేజీల లడ్డులు,స్వీట్ స్టాల్ యూనియన్ సభ్యులు 120 కేజీల లడ్డులు,పళ్ళ వర్తక సంఘం సభ్యులు 3000 కమల పండ్లు భక్తులకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఆలయ ఈఓ అల్లు దుర్గా భవాని ఆధ్వర్యంలో సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.సీఐ వెంకటనారాయణ ఆధ్వర్యంలో ద్రాక్షారామ పోలీసులు బందోబస్తు నిర్వహించారు...

# కొపనాతి కృష్ణమ్మ గజమాల యాత్ర



**మామిడికుదురు.జనవరి 28(ప్రభాతవార్త)** అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ వ్యవస్థాపకులు కొపనాతి కృష్ణమ్మ గజమాల యాత్ర బుధవారం అత్యంత ఘనంగా జరిగింది. కృష్ణమ్మ స్వగ్రామం అల్లవరం మండలం ఓడలరేవు నుంచి యాత్ర ఘనంగా ప్రారంభమయ్యింది.రక రకాల రంగు రంగుల పుష్పాలతో సుందరంగా అలంకరించిన వాహనంపై గజమాలను ఊరేగిస్తూ ప్రారంభమైన యాత్ర వై జంక్షన్, వైనతేయ గోదావరి వారధి మీదుగా పాశర్లపూడి,మామిడికుదురు,నగరం గ్రామాల మీదుగా యాత్ర సాగింది.జిల్లా నలుమూలల నుంచి భారీ స్థాయిలో తరలి వచ్చిన అగ్నికుల క్షత్రియ సంఘాల ప్రతినిధులు, యువకులు ఈయాత్రలో పాల్గొన్నారు.వందలాది మోటార్ సైకిళ్ల పై యువత సందడి చేశారు.ఏవిధమైన అవాంచనీయ సంఘటనలు జరగకుండా దారి పొడవునా పోలీసు బందోబస్తు నిర్వహించారు.

# హెల్త్ ఎడ్యుకేటర్కు ఘన సన్మానం



**యు.కొత్తపల్లి, జనవరి 28 (ప్రభాతవార్త):** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కే. కృష్ణ ప్రసాద్ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి చోడిశెట్టి సుష్మ ఆధ్వర్యంలో సిబ్బంది ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలోని విధులు నిర్వహించే సిబ్బందికి ఉత్తమ సేవా పురస్కారం దక్కడం ఆనందంగా ఉందన్నారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని వచ్చే సంవత్సర గణతంత్ర దినోత్సవానికి మరిన్ని ఉత్తమ సేవా పురస్కారాలు సిబ్బంది పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ టీబీటీ సుందరి, హెచ్. ఎస్ రాధాకృష్ణ, హెచ్.వీ అన్నపూర్ణ, ఎంఎల్ హెచ్ పీలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజనం అందక విద్యార్థులు ఇబ్బందులు..



**ఆత్రేయపురం, జనవరి, 28,(ప్రభాత వార్త)** కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కు మధ్యాహ్న బోజన పథకంలో విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారం అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, డిప్యూటీ సి ఎం, పవన్ కళ్యాణ్ లు ఎంతో ప్రతిష్టత్మాకంగా ప్రవేశపెట్టిన కొన్ని చోట్ల సరైన భోజనం అందక విద్యార్థులు ఇబ్బందులకు గురూతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మధ్యాహ్న బోజన పథకంలో భోజనం సరైన సమయానికి అందక ఇబ్బందులు పడుతున్నామన్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్న ఘటన ఆత్రేయపురం మండల పరిధిలో ర్యాలి ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో చోటుచేసుకుంది. దీనిపై విద్యార్థినులు స్కూల్ హెచ్ఎం ను అడుగుతున్న సమాధానం చెప్పలేని స్థితిలో పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులు ఉండడం విశేషం. బాలబాలికలు (విద్యార్థులు) తగిన సమయానికి పెట్టకపోగా భోజనాల్లో కోడిగుడ్లు 240 మంది విద్యార్థులు ఉండగా కేవలం 70 కోడిగుడ్లు వేయటం గమనార్హం. అన్ని ఉండి విద్యార్థులకు సరైన భోజనం, సాంబారు, రసం, కోడిగుడ్లు, పెట్టకపోవడంతో బుధవారం ర్యాలి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మధ్యాహ్నం భోజనం పథకం ఆయమ్మలను సరైన భోజనం పెట్టడం లేదని నిరసన వ్యక్తం చేశారు. మధ్యాహ్నం భోజనం విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. దీనిపై ఆయమ్మలు మేము ఇష్టమైతే వండుతాము లేదంటే లేదు అని అనడంతో కొంత సమయం విద్యార్థులు నినాదాలు చేసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. సరైన సమయానికి భోజనాలు అందించాలని లేకపోతే కుదరదని ఆత్రేయపురం మండలాధికారులు సూచనలతో ఉన్నత పాఠశాల హెచ్ఎం,ఉపాధ్యాయులు సరైన టైమ్ కి భోజనాలు అందిస్తామని విద్యార్థులకు, గ్రామస్తులకు తెలియజేశారు.

# అంగరంగ వైభవం.. సత్తెమ్మ సంబరం..

**మేళతాళాలు, ప్రత్యేక వేషధారణలతో అమ్మవారి ఊరేగింపు..**

**-- పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు, మొక్కులు చెల్లింపు..**



**ప్రత్తిపాడు, జనవరి28 (ప్రభాతవార్త)** ప్రత్తిపాడు గ్రామంలోని సత్తెమ్మ తల్లి 49వ జాతర మహోత్సవం చివరి ముగింపు బుధవారం సత్తెమ్మ తల్లి అమ్మవారి ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగాయి. మేళతాళాలు, గరగ నృత్యాలు, కోలాటాలు, ప్రత్యేక వేషధారణలతో వేలమంది భక్తులు పాల్గొని, ముడుపులు మొక్కుబడులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రధాన రహదారి అంతా భక్తుల కోలాహలం నడుమ అమ్మవారి ఊరేగింపు ఆద్యంతం కన్నుల పండుగలా జరిగింది. గ్రామంలోని బత్రాజుల సత్తెమ్మగా కొలిచే అమ్మవారు ఉత్సవం గ్రామస్తులందరూ కలిసి నిర్వహిస్తారు. ఏడాదికి ఒకసారి నిర్వహించే ఈ సంబరంలో వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను విస్మరించడం వల్లే ఘోర ఓటమి.. : జగ్గిరెడ్డి



అంబాజీపేట,జనవరి 28,(ప్రభాతవార్త): కార్యకర్తలను విస్మరించడం వలనే గత ఎన్నికల్లో వైసిపి ఘోరంగా ఓటమి చెందిందని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని అంబాజీపేట పెద్దవీధిలోని ఏవీఎస్, వైవిఎస్ కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించారు.. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జగ్గిరెడ్డితో పాటు వైసీపీ టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు కారుమూరి సునీల్ యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి యనమల నాగార్జున యాదవ్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన వాలంటరీ వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగా పార్టీ కోసం నిరంతరం కష్టించి పని చేసే కార్యకర్తలను విస్మరించారన్నారు. దాని ఫలితం 2024 లో జరిగిన ఎన్నికల్లో చూశామని జగ్గిరెడ్డి తెలిపారు. పి.గన్నవరం నియోజకవర్గం లో పార్టీలోని 18 అనుబంధ విభాగాల ద్వారా 6067 మందిని ఎంపిక చేయాల్సి ఉండగా, వారిలో 3326 మంది పేర్లు వైసీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి లాప్టాప్ లో నమోదయ్యాయని,మిగిలిన 2741 మంది పేర్లు త్వరితిగ తిన పూర్తిచేసి పార్టీ అధిష్టానానికి అందజేయాలన్నారు.అతి తక్కువ సమయంలో ఎక్కువమంది పేర్లను నమోదు చేసిన పి.గన్నవరం నియోజకవర్గం రాష్ట్రంలోనే ముందంజలో ఉందన్నారు. పార్టీ కోసం నిరంతరం కష్టించే కార్యకర్తలకు ప్రమాద బీమా కల్పించే యోచనలో పార్టీ అధిష్టానం ఉందని వెల్లడించారు.త్వరలోనే గ్రామాల్లో పర్యటించి పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.పి.గన్నవరం నియోజకవర్గం సమన్వయకర్త గన్నవరపు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పి. గన్నవరం,మామిడికుదురు, అయినవిల్లి, అంబాజీపేట మండలాల నుండి అధిక సంఖ్యలో వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దొమ్మేటి సత్యమోహన్, రామచంద్రపురం వైసీపీ సమన్వయకర్త పిల్లి సూర్యప్రకాష్, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరిదేవి, నాయకులు పీకే రావు,నేలపూడి స్టాలిన్ బాబు,మందపాటి కిరణ్ కుమార్, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు,జడ్పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, వైసీపీ మండల శాఖ అధ్యక్షుడు విత్తనాల ఇంద్రశేఖర్, కొర్లపాటి కోటబాబు, కోట బేబీరాణి, వక్కలంక రాధాకృష్ణమూర్తి, బదుగు సత్యనారాయణమ్మ, నేలపూడి విలసిత మంగతాయారు,చిట్టూరి రాధాబాయి, కుసుమ వరలక్ష్మి,కాంగ్రేగుల గోపి పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్‌కు ఘన సన్మానం



మామిడికుదురు.జనవరి 28(ప్రభాతవార్త) లూటుకుర్రు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ గా పని చేస్తున్న నీతిపూడి హరిచరణ్ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా రిపబ్లిక్ డే సేవా సందర్భంగా సేవా పురస్కారం అందుకున్నారు.ఆయనను ఎంపిపి కుసుమ వనజకుమారి,గ్రామ సర్పంచ్ అడబాల తాతకాపు స్థానికులు ఘనంగా సన్మానించారు.పూల మాలలు వేసి శాలువాలతో సత్కరించారు.ఉత్తమ సేవలు అందించే వారికి ప్రభుత్వం నుంచి ఎల్లప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందన్నారు.కార్యక్రమంలో బొంతు మణిరాజ్,నూటుకుర్తి సత్యనారాయణ,కొల్లాబత్తుల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## కోటిపల్లిలో 30న ఆర్డీవో సమావేశం

కె.గంగవరం, జనవరి 28,(ప్రభాతవార్త): గంగవరం మండలం కోటిపల్లి గ్రామంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం లో వేంచేసినటువంటి శ్రీ రాజరాజేశ్వరి సమేత ఛాయా సోమేశ్వర స్వామి ఆలయంలో ఫిబ్రవరి 15న జరగబోయే మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై ఆర్డీవో అఖిల ఆధ్వర్యంలో జరగబోయే సమీక్ష సమావేశాన్ని ఈనెల 30న సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయా ఈవో జే భీమశంకరం తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు ఆలయా ప్రాంగణంలో జరగబోయే ఈ కార్యక్రమానికి తప్పక హాజరుకావాలని ఆయన తెలిపారు. కొన్ని అనిర్వ కారణంగాల వల్ల 29న జరగవలసిన ఈ కార్యక్రమంన్ని 30వ తారీకు కి మార్చినట్లు ఆయన తెలిపారు.

## శ్రీ సత్యసాయి సేవా సంస్థ 19వ వార్షికోత్సవం...

### టైలరింగ్ లో శిక్షణ పొందిన 47 మందికి సర్టిఫికెట్స్ అందజేత.



ఆత్రేయపురం,జనవరి, 28,(ప్రభాత వార్త) శ్రీ సత్యసాయి సేవా సంస్థ 19వ వార్షికోత్సవాన్ని బుధవారం ఆత్రేయపురం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావులపాలెం తేజ భోజనం నిత్యాన్నదాత చిన్నం తేజారెడ్డి, డాక్టర్ మణిహంస తేజారెడ్డి, దంపతులు పాల్గొని 90 రోజులు టైలరింగ్ లో శిక్షణ పొందిన 47 మందికి సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన మెడికల్ క్యాంపులో 357 మందికి వైద్య పరీక్షలు చేసి కళ్ళజోళ్ళు, మందులు అందజేశారు. అనంతరం ట్రైనర్ ద్వారకామాయి సత్కరించి 400 మందికి భోజన ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గాదిరాజు ప్రసాద్ రాజు,పేపకాయల రామారావు, పేపకాయల మురళి, పేపకాయల సాయిబాబు, పేపకాయల రామకృష్ణ, పేపకాయల త్రిమూర్తులు, జవ్వాది నరసింహమూర్తి, నారాయణరాజు, పండు రాజు, మన్యం పర్వత వర్ధనరావు, కొవ్వూరి వివేకానంద రెడ్డి, నడింపల్లి రామకృష్ణంరాజు, మేడపాటి భాస్కరరెడ్డి, చిన్నం సోమిరెడ్డి, సిద్దిరెడ్డి రామకృష్ణ, ఒంటెద్దు బంగారయ్య, కొవ్వూరి బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొని సేవలు అందించారు.

## అంగరంగ వైభవంగా వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవం

### -గోవింద నామస్మరణలతో మారుమ్రోగిన మల్లేపల్లి



గండేపల్లి జనవరి 28(ప్రభాతవార్త): గండేపల్లి మండలంలో మల్లేపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ లక్ష్మి ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవం అంగరంగ వైభవంగా గ్రామ పురోహితులు చింతా అరుణ్ కుమార్ శర్మ, ఆలయ పురోహితులు వైష్ణవ దాసు నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్థులు భక్తుల సహకారం నిర్వహించారు. బుధవారం భక్తులు స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామి వారిని ఆలయం నుండి రథంపై భాజా భజంత్రీలు, కోలాట నృత్యాలు, భజన బృందం, శక్తి వేషాలు, బాణసంచా, గోవింద నామ స్మరణలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ ఊరేగింపులో స్వామివారి రథం వెంట చిన్నారులు కలశాల శిరస్సుపై ధరించిన దృశ్యాలు పలువురిని ఆకర్షించాయి.అనంతరం నదీజలాలతో స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొమ్మా శ్రీను,రాష్ట్ర టిడిపి శెట్టి బలిజి కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, కాకినాడ జిల్లా టిడిపి శెట్టిబలిజ కన్వీనర్ పంపన బుజ్జి, కాకినాడ జిల్లా శెట్టి బలిజి సంఘం అధ్యక్షులు గుత్తుల శ్రీనివాస్, రాష్ట్ర శెట్టిబలిజి సంఘం ఉపాధ్యక్షులు చొల్లంగి వేణుగోపాల్,చింతపల్లి వీరభద్రరావు,ఆలయ కమిటీ సభ్యులు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఆరోగ్య మందిరానికి శంకుస్థాపన



పి. గన్నవరం జనవరి 28( ప్రభాత వార్త) పోతవరం గ్రామంలో సుమారు రూ.36 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవనానికి పి. గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ . శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , అలాగే ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ . రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా ఆరోగ్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ముందుండి నడిపిస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల నిర్మాణం ఎంతో కీలకమని, ఇవి ప్రజారోగ్యాన్ని మరింత మెరుగుపరుస్తాయని అన్నారు. అదేవిధంగా పి. గన్నవరం నియోజకవర్గానికి మొత్తం 44 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు మంజూరు కావడం, వాటి నిర్మాణానికి సుమారు రూ.14 కోట్ల నిధులు కేటాయించబడినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ ఆరోగ్య మందిరాలన్నీ త్వరలోనే పూర్తిచేసి ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ కి వినతి పత్రం అందించిన వారధి సాధన సమితి



కె.గంగవరం, జనవరి 28, (ప్రభాతవార్త): గంగవరం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధ్యక్షురాలు పంపన నాగమణి సుబ్బారావును వారధి సాధన సమితి అధ్యక్షులు సలాది సతీష్ నాయుడు తన సభ్యులతో కలిసి మెమోరాండం అందించినట్లు ఆయన తెలిపారు. వరదలు వర్షాలు వచ్చే సమయంలో జిల్లా పనుల మీద కలెక్టర్ కార్యాలయానికి, జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి ఇతర కార్యాలయాలకు వెళ్ళవలసి వస్తే యానం మీదుగా వెళ్ళడం వల్ల ఒక రోజంతా వృధా అవుతుందని ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, మండల సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం చేయవలసిందిగా వారధి సాధన సమితి సభ్యులు కోరారు. ఈ సందర్భంగా ఎంపీపీ నాగమణి సుబ్బారావు మాట్లాడుతూ వారధి ప్రజలకు చాలా అవసరమని,నా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నానని, తీర్మానం చేసి కలెక్టర్ కి వినతి పత్రం పంపుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి ప్రధాన కార్యదర్శి ఎం వివి రమణమూర్తి ,ఉపాధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ ,మండల బిజెపి అధ్యక్షుడు కొప్పిశెట్టి చంద్రావు, మండల ప్రధాన కార్యదర్శి ఎ నారాయణమూర్తి,నున్న సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రార్థనతో పాటు సేవలు అందించండి : పాస్టర్ నరేష్ కుమార్



కొత్తపేట, జనవరి 28,(ప్రభాతవార్త) క్రైస్తవులు ప్రార్థనతో పాటు సేవలు కూడా అందించాలని క్రైస్తవ ప్రబోధకులు పాస్టర్ నరేష్ కుమార్ విశ్వాసులకు ఉద్బోధించారు కొత్తపేట మార్కెట్ వీధిలో మంగళవారం రాత్రి క్రైస్ట్ చర్చ్ నిర్వహకులు రొట్ట హరినాథ్ రొట్ట ప్రసాద్ ల ఆధ్వర్యంలో "కరిగిపోతున్న కాలం పొంచి ఉన్న ప్రమాదం"అనే అంశంపై క్రైస్తవ సభ నిర్వహించారు బ్రదర్ కానూరు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రబోధకులు బ్రదర్ చంటిబాబు బ్రదర్ మోషే బ్రదర్ రమణ బ్రదర్ ప్రసాద్ లు క్రీస్తు జననం మొదలుకొని ఆయన ప్రబోధనలు సిలువ వేయబడడం పునరుద్ధారణ తదితర అంశాలపై ప్రసంగించారు ముఖ్య ప్రసంగీకులు నరేష్ కుమార్ మాట్లాడుతూ మానవుల జీవిత కాలం అతి తక్కువని ఆ సమయాన్ని వ్యక్తిగత ఆపేక్షలకు ఖర్చు పెడుతున్నామని దేవుని ఆశయాలు ప్రబోధనలు బైబిల్ వాక్యములు అనుగుణంగా జీవిత కాలాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు స్వచ్ఛత శాంతి కరుణ క్షమాగుణం తదితర అంశాలతో ప్రార్థించడంతోపాటు ప్రతి క్రైస్తవుడు సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలని ఉద్బోధించారు కార్యక్రమంలో కొత్తపేట పరిసర గ్రామాల నుంచి క్రైస్తవ విశ్వాసులు విచ్చేశారు అనంతరం ప్రేమ విందు ఏర్పాటు చేశారు

## పి.గన్నవరంలో వై సి పి సంస్థాగత నిర్మాణ సమావేశం



పి.గన్నవరం జనవరి 28( ప్రభాత వార్త (నియోజకవర్గంలో వైయ?స్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం నియోజకవర్గ ఇంచార్జి గన్నవరపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా కారుమూరి సునీల్ , నాగార్జున యాదవ్ , చిర్ల జగ్గిరెడ్డి విచ్చేయగా, రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు . కూడా పాల్గొన్నారు. పార్టీకి అసలైన ప్రాణవాయువైన కార్యకర్తలకు గ్రామ స్థాయి నుంచే సరైన గుర్తింపు మరియు బాధ్యతలు కల్పించాలనే ఉన్నత లక్ష్యంతోనే ఈ సంస్థాగత నిర్మాణ కార్యక్రమాన్ని పార్టీ చేపట్టింది. ఎన్నాళ్లుగానో పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న కార్యకర్తలకు తగిన గుర్తింపు లేదన్న వాస్తవాన్ని గుర్తించిన పార్టీ అధినేత వైయ?స్ జ?గ?న్ మోహ?న్ రెడ్డి , భవిష్యత్తులో పార్టీని మరియు ప్రభుత్వాన్ని గ్రామ స్థాయిలో కార్యకర్తల సారధ్యంలోనే నడిపించాలనే దృఢ సంకల్పంతో ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని, రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని చాటిచెప్పారు.


## కూటమి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి..

### నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు మురళీ కృష్ణంరాజు



ప్రత్తిపాడు,జనవరి28(ప్రభాతవార్త) కూటమి ప్రభుత్వ వైఫల్యాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణంరాజు పిలుపు నిచ్చారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నియోజకవర్గం సమన్వయకర్త వడ్డె రఘురాం అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు,మాజీ మంత్రి ప్రకాశం జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ తణుకు నియోజకవర్గం సమన్వయకర్త కారుమూరి నాగేశ్వరరావు,నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణ రాజు,మాజీ మంత్రి పిఎసి సభ్యులు ఆచంట నియోజకవర్గ సమన్వయకర్త చెరుకువాడ శ్రీ రంగనాథరాజు,గోపాలపురం నియోజకవర్గ సమన్వయకర్త మాజీ హోమ్ మంత్రి తానేటి వనిత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరు నిబద్ధతతో పని చేయాలని, మళ్లీ జగనన్న ముఖ్యమంత్రిని చేయాలన్న లక్ష్యంతోనే ఉండాలన్నారు. కూటమిలో చంద్రబాబు సంపద సృష్టి లేదని, అప్పులకు అడ్రసుగా మార్చారని, విద్య, వైద్యం, వ్యవసాయం నిర్వీర్యం చేశారన్నారు. పేదల వైద్యానికి, ఆరోగ్యానికి పెద్దపీట వేశారన్నారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ బలం చూపించాలన్నారు. ఈ సమావేశంలో రాజానగరం నియోజకవర్గ సమన్వయకర్త యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా, మాజీ ఎంపీ అమలాపురం రాష్ట్ర మహిళ విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ చింత అనురాధ, ఉంగుటూరు నియోజకవర్గ సమన్వయకర్త పుప్పల వాసుబాబు,ఎమ్మెల్సీ వంక రవీందర్,ఉండి నియోజకవర్గ సమన్వయకర్త పివిఎల్ నరసింహారాజు,రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షులు రామారావు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాతకోటలో ఉచిత పశు వైద్య శిబిరం



కె.గంగవరం,జనవరి 28,(ప్రభాతవార్త): మండలంలోని పాతకోట గ్రామంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరానికి సుమారు 38 మంది రైతులు తమ 62 పశువులకు వైద్య పరీక్షలు ఏడి (అసిస్టెంట్ డైరెక్టర్, యానిమల్ హస్బంద్రీ) ఓ రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. పరీక్షల అనంతరం అవసరమైన పశువులకు మందులు,మినరల్ మిక్చర్ ప్యాకెట్లు అందజేయగా, తమ వంతు సహాయంగా పి సైనోరా ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమానికి వైద్యులు కే భావనజ్యోతి, వైద్యులు సంయుక్త లక్ష్మి ,ఏ హెచ్ ఏ దుర్గ, వెటర్నరీ సిబ్బంది,స్థానిక రైతులు నాయకులు ములకల రామచంద్రరావు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తండ్రిలేని విద్యార్థులకు ఫీజులో 25శాతం రాయితీ!




అమలాపురం, జనవరి28, ప్రభాతవార్త అమలాపురం పరిసర ప్రాంత విద్యార్థులు ఉత్తమ విద్య కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, మన దగ్గరే అత్యుత్తమ ప్రమాణాలతో విద్యనందించడమే లక్ష్యంగా 'బివిసి అక్షర్ జూనియర్ కళాశాల' పనిచేస్తోందని సంస్థల సెక్రెటరీ కరెస్పాండెంట్ బోనం కృష్ణ సతీష్ తెలిపారు.?బివిసి అక్షర్ కళాశాలలో 10వ తరగతి పూర్తవుతున్న విద్యార్థులు, తల్లిదండ్రుల కోసం జెఇఇ (మెయిన్స్ అడ్వాన్స్), నీట్ వంటి పోటీ పరీక్షలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేలా స్కాలర్షిప్ టెస్ట్ నిర్వహించారు. సాయి బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ (అల్లవరం) సహకారంతో తండ్రి లేని విద్యార్థులకు 25శాతం ట్యూషన్ ఫీజును మాఫీ చేస్తామని వైస్ ప్రెసిడెంట్ బండిగుప్తాపు పాండురంగ ప్రకటించారు.విద్యా ప్రమాణాలతో పాటు విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ తమ ప్రత్యేకత అని మేనేజింగ్ డైరెక్టర్ బోనం విజయలక్ష్మి తెలిపారు.దేశవ్యాప్తంగా సుదీర్ఘ అనుభవం ఉండి,గతంలో అత్యుత్తమ ర్యాంకులు సాధింప జేసిన అధ్యాపక బృందంతో శిక్షణ ఉంటుందని కళాశాల డీన్, ప్రిన్సిపాల్ అడబాల దుర్గారావు వివరించారు.?ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.హెచ్వోడిలు జానకిరామ్ భీమన, రాజేశ్ కటకం విద్యార్థులకు భవిష్యత్ దిశానిర్దేశం చేశారు.

## భూసారం పెరిగేందుకు ప్రకృతి వ్యవసాయం తోడ్పాటు..



అంబాజీపేట,జనవరి 28,(ప్రభాతవార్త): భూసారాన్ని పెంపొందించే విధంగా ప్రకృతి వ్యవసాయం తోడ్పడుతుందని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు ఏవీఎస్ రాజశేఖర్ అన్నారు. మండలంలోని ముక్కామల రైతు సేవా కేంద్రంలో ఆత్మ సౌజన్యంతో వ్యవసాయ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి కె.ధర్మప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాజశేఖర్ మాట్లాడుతూ పంటలలో రసాయనిక ఎరువులకు బదులుగా ప్రకృతి సహజ సిద్ధంగా లభించే నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, ధ్రువ జీవామృతం వంటి కషాయాలను తయారు చేసుకుని వాటిని ఉపయోగించడం ద్వారా ఆరోగ్యకరమైన పంటలను పండించుకోవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కషాయాలను తయారు చేసే విధానాన్ని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి.జాబేజ్ శాస్త్రి, గ్రామ వ్యవసాయ సహాయకులు నందెపు శ్రీ తేజ, ఇరుసుమండ సొసైటీ ఛైర్మన్ సుంకర గణపతిరావు, దేవరపల్లి చిన బాలయోగి, దువ్వూరి లక్ష్మీనారాయణ, దువ్వూరి సోమయాజులు తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం



కాట్రేనికోన జనవరి 28(ప్రభాతవార్త) మండల కేంద్రమైన కాట్రేనికోనలో సుబ్రహ్మణ్యేశ్వర ఆలయ వద్ద నెలకొన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ 33వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని పూలమాలలతో అలంకరించారు. సాయంత్రం భజన కార్యక్రమం ఏర్పాటు చేస్తారు. భక్తి పాటలతో అలరించారు. స్థానికులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## కొబ్బరి సాగు రైతుల ఆదాయవృద్ధికి కీలకం... కలెక్టర్

అమలాపురం కలక్టరేట్, జనవరి 28,ప్రభాతవార్త స్వర్ణాంధ్ర వికసత్ భారత్ సంకల్ప సాధనకై ఒకే



జిల్లా ఒకే ఉత్పత్తి నానుడికి అనుగుణంగా జిల్లాలో కొబ్బరి విలువ ఆధారిత పరిశ్రమల స్థాపన ద్వారా వార్షిక వృద్ధిరేటు 15% సాధన దిశగా అధికారులు అంకిత భావం చిత్తశుద్ధితో పాటుపడాలని జిల్లా కలెక్ట ర్ ఆర్ మహేష్ కుమార్ సూచించారు. బుధవారం స్థాని కలెక్టరేట్లో ఉద్యాన వ్యవసాయ మార్కెటింగ్ శాఖాధికారులతో కొబ్బరి ఉత్పత్తుల దిగుబడి మార్కెటింగ్ కొబ్బరి స్థూల జాతీయ ఉత్పత్తి అం శాలపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కొబ్బరి సాగు రైతుల ఆదాయవృద్ధికి, గ్రామీణ ఆర్థికాభివృద్ధికి కీలకమైన అంశంగా కొబ్బరి సాగు నిలుస్తోందన్నారు. కొబ్బరి దిగుబడిని పెంచడమే కాకుండా, సమర్థవంత మైన మార్కెటింగ్ విధానా ల ద్వారా రైతులకు న్యాయమైన ధరలు లభించేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లాలో మామిడికుదురు,ఉప్పలగుప్తం మండలాలలో కొబ్బరి విలువ ఆధారిత ఎం ఎస్ ఎం ఈ పార్కులు ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ యూనిట్లు నెలకొల్పేందుకు ప్రభుత్వ పరంగా చర్యలు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు, సరఫరా డిమాండ్ ధోరణులు, విలువ ఆధారిత ఉత్పత్తులు కొబ్బరి నూనె, కోప్రా, ఫైబర్ మొదలైన అభివృద్ధిపై సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యా న శాఖ అధికారి బివి రమణ వ్యవసాయ మార్కె టింగ్ శాఖ సహాయ సంచాలకులు కే విశాలాక్షి అంబాజీపేట మార్కెటింగ్ కమిటీ ప్రతినిధులు పాల్గొ న్నారు

## రూ.4 లక్షల వెండి గరగ సమర్పణ



మామిడికుదురు.జనవరి 28(ప్రభాతవార్త) పాశర్లపూడి గ్రామ దేవత కొండాలమ్మ అమ్మవారి జాతర సందర్భంగా కైకాలపేటకు చెందిన గంధం లక్ష్మీ నరసింహస్వామి,లక్ష్మీ పార్వతి దంపతులు బుధవారం రూ.నాలుగు లక్షల విలువైన వెండి గరగ సమర్పించారు.కిలో వెండితో చేయించిన గరగను కుటుంబ సభ్యులతో కలిసి ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజల అనంతరం దాన్ని అమ్మవారికి సమర్పించారు.

## డంపింగ్ యార్డ్ సమస్యకు పరిష్కారం

కె.గంగవరం, జనవరి 28, (ప్రభాతవార్త): గంగవరం మండలంలోని పామర్రు గ్రామ పాఠశాల వద్ద గృహ వ్యర్థాలు వేయడంతో డంపింగ్ యార్డ్ గా మారింది. సమీప ప్రాంతంలో నివసించే వారికి పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల కు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన ఉద్దేశంతో కొప్పిశెట్టి చంద్రావు గ్రీవెన్స్, కార్మిక శాఖ మంత్రి సుభాష్ కి వినతి పత్రం అందించారు. సత్వరగా స్పందించిన అధికారులు స్కూల్ దగ్గరలో వేసిన డంపింగ్ యార్డ్ ను పూర్తిగా తీసివేసి శుభ్రం చేసి మరొక్కసారి వేయమని స్థానిక అధికారులు హామీ ఇచ్చారు. దీంతో స్థానికులు కొప్పిశెట్టి చంద్రావును అభినందించారు.

## సత్యం ఫౌండేషన్ ఛైర్మన్ కు ఘన సత్కారం



రామచంద్రపురం,జనవరి 28,(ప్రభాతవార్త):: జిల్లాలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యంను బుధవారం ప్రభుత్వ అధికారులు,ప్రముఖ నాయకులు ఘనంగా సత్కరించారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ చేతుల మీద తీసుకున్నారు.గవర్నర్ భవన్లో ఎట్ హోం కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఏపీ ఎన్జీవో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు మాధవరపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారు.అనంతరం పూలమాలలు,దుస్సాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చిక్కాల సూర్యారావు,ఆర్గనైజింగ్ సెక్రటరీ పెట్టా సత్యనారాయణ,జాయింట్ సెక్రటరీలు అశోక్,శ్రీ వెంకటేష్,ఉపాధ్యక్షులు ఇమ్మమ్ షరీప్,ఏరియా ఆసుపత్రి సెక్యూరిటీ సూపర్వైజర్ పలివెల శ్రీను,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ దడాల నాగార్జున,ప్రజాసేన అధ్యక్షుడు,తెలుగుదేశం పార్టీ నాయకులు కాటే సుబ్రహ్మణ్యం అధికసంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు...

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps